విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను. పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 670 | ఆదివారం 287. 6. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00




## చెరువులకు జీవం!

- 107 కోట్లతో మరో 4 చెరువుల అభివృద్ధి
- పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్
- 311 ఎకరాల విస్తీర్ణంలో సుందరీకరణ

2

## తెలుగు రాష్ట్రాలకు రెయిన్ అలర్ట్!

ఏపీ, తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు

పిడుగులతో కూడిన వానలు పడే అవకాశం



తెలుగు రాష్ట్రాల్లో రానున్న 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈదురుగాలులు, పిడుగులు పడే ముప్పు ఉన్నందున ఏపీ, తెలంగాణ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.

## ఇంధన ధరలు ఎందుకు తగ్గట్లేదు?



- భారత్‌లో ఇంధన ధరలు ఎందుకు అధికంగా ఉన్నాయి
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- భాజపా ప్రజల జేబులను ఖాళీ చేస్తోంది
- 'ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ బ్యారెల్ 70 డాలర్లకు పడిపోయింది.
- అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలను మోదీ ప్రభుత్వం ఎందుకు తగ్గించడం లేదు?'

## నీళ్ల మంత్రి ఉత్తమ్‌ను కూడా బయట కూర్చోబెట్టేంత సీక్రెట్ ఏముంది..?



- మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు
- తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన చర్చల వివరాలు ప్రజల ముందు పెట్టాలి
- తెలంగాణ ఇంజనీర్లు, మన ఈఎన్సీని కూడా లోపలికి ఎందుకు రానివ్వలేదు

## ప్రతీ బూత్‌లో బీఆర్ఎస్ పార్టీకే మెజారిటీ

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి
- మహేశ్వరంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం
- రాష్ట్రంలో వికాసం పోయింది.. విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలింది



## సీఎం సలహాదారుగా రామకృష్ణారావు

- సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- సీఎంవో నుంచి అజిత్ రెడ్డి ఔట్
- జీఏడీకి అహ్మద్ నదీమ్ నియామకం



3

# వీబీజీ రామ్‌జీ చట్టాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం

- వీబీజీ రామ్‌జీ చట్టంపై తెలంగాణ సర్కార్ సమరం
- కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టం --2025పై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ అభ్యంతరం
- ఈ చట్టం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్రాల హక్కులను హరించేలా ఉంది
- న్యాయపరంగా, రాజ్యాంగపరంగా వ్యతిరేకించాలి
- పథకం అమలులో 40 శాతం ఆర్థిక భారం



హైదరాబాద్ తెలంగాణ వాణి)
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వీబీజీ రామ్‌జీ చట్టం--2025పై రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చట్టం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్రాల హక్కులను హరించేలా ఉందని పేర్కొంటూ.. దీనిని న్యాయపరంగా, రాజ్యాంగపరంగా వ్యతిరేకించాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ రెండో సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క ప్రత్యక్షంగా, మంత్రులు వివేక్, తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. గ్రామీణ పేదల ఉపాధికి భంగం కలిగించేలా ఉన్న నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. పథకం అమలులో 40 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై మోపి, నిర్ణయాధికారం మాత్రం కేంద్రం వద్దే ఉంచుకోవడం అన్యాయమని సబ్ కమిటీ తేల్చిచెప్పింది. చట్టంలోని 60 రోజుల ఉపాధి విరామ నిబంధన ఆచరణ సాధ్యం కాదని, ఇది లక్షలాది కూలీల పొట్టకొట్టడమేనని మంత్రులు అభిప్రాయపడ్డారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాదనను బలంగా వినిపించాలని సబ్ కమిటీ నిర్ణయించింది. నార్మెటివ్ అలొకేషన్ కాకుండా, ఉపాధి హామీ చట్టం అసలు ఉద్దేశం ప్రకారం డిమాండ్ ఆధారిత నిధుల విడుదల జరగాలని సబ్ కమిటీ అభిప్రాయపడింది. ప్రజాసంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్న సబ్ కమిటీ, తన సిఫార్సులను జూలై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సమర్పించనుంది. అవసరమైతే ఈ అంశంపై న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేసింది.

### ఇందిరమ్మ ఇళ్ల శ్లాబు పరిమాణంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల శ్లాబు సైజుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. శ్లాబు 500 నుంచి 750 అడుగులు మాత్రమే ఉండాలని జీవోలో పేర్కొంది. శ్లాబు ముందువైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్లాబు విస్తీర్ణం పెరగడం వల్ల లబ్ధిదారులకు ఖర్చు పెరుగుతోందని హౌసింగ్ కార్పొరేషన్ తెలిపింది.

# మీరు గుండెలు బాదుకున్న ఎస్ఐఆర్ ఆగదు

- బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- కేంద్రఎస్ఐఆర్ అంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- ఎస్ఐఆర్ చేసిన రాష్ట్రాల్లో పోలింగ్ శాతం భారీగా పెరిగింది
- వాళ్ల పప్పులు ఉడకవనే విమర్శలు








## సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

- ఎన్నికల సంఘం కీలక ప్రకటన

4



## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

ఎనిమిది మంది నిందితుల అరెస్ట్

4

# అంబేద్కర్ కాలనీలో నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు



**ఆదిలాబాద్, జూన్ : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీ (వార్డు నం. 31)లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిఅజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన అస్మా బేగంల నూతన గృహం ను మంత్రులు ప్రారంభించి, ఇంటిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారును అభినందించి, వస్త్రాలు అందజేసి సన్మానించారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన సొంత ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమం పై ఎలాంటి అపోహాలు వద్దు



**మందమర్రి జూన్ 27 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి పట్టణంలోని 18 వ వార్డు గాంధీ నగర్ లో శనివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించా రు.బూత్ స్థాయి అధి కారులు ( బీఎల్ఓ) లు నాయకులు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకు లు జావిద్ ఖాన్ మాట్లా డుతూ ఈ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగుతోం దని, తొలుత బీఎల్ఓలు ప్రతి ఇంటికి తిరిగి ఈ ఫారాలను పంపిణీ చేస్తా రని తెలిపారు. ఎవరికైనా ఈ ఫారం లు అందకపోతే ఆన్ లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ లో నమోదు చేసుకునే అవ కాశం కూడా ఉంటుందని తెలిపారు.ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఎలాంటి అపోహలకు గురికావాల్ససిన అవసరం లేదని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వేముల శ్రీనివాస్, రాము ,బీఎల్ఓ సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అధికారికి ఘన సన్మానం



**మందమర్రి జూన్ 27 (తెలంగాణ వాణి విలేకరి)**
సింగరేణి కార్పొరేట్ లొ జి ఎం విజిలెన్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న పి.రాజీవ్ కుమార్, త్వర లో పదవీ విరమణ చేయ నున్న సందర్భంగా, శని వారం మందమర్రి ఏరియా కు విచ్చేశారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరి యా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంద మర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధా కృష్ణ , ఏరియా ఉన్నతా ధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ సర్వీసులో పి. రాజీవ్ కుమార్ అందిం చిన సేవలను కొనియా డారు. ఈ ఆత్మీయ సన్మా న కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, డి జి ఎం (ఐ ఈ డి) కె.కిరణ్ కుమార్, డి వై జి ఎం (ఏ ఎస్ ఓ) వి. మురళి, డి జి ఎం (సర్వే) భుఖ్య దేశాయ్, డి జి ఎం (సివిల్) షేక్ మదీనా భాష , ఫారెస్ట్ అధికారి నవీన్ , క్వాలిటీ అధికారి ప్రదీప్, డి జి ఎం (పర్సనల్) విజయ్ సందీప్, ఎస్.రాజ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ (అకౌంట్స్) పాల్గొన్నారు.

# తాటిగూడలో నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు



**ఆదిలాబాద్, జూన్ : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆదిలాబాద్ పట్టణంలోని 23వ వార్డు తాటిగూడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు డోమటి లావణ్య, అలాగే వాంఖడే తానుబాయి -- మాధవ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు నూతన గృహాలను పరిశీలించి, లబ్ధిదారులను అభినందించారు. వారికి వస్త్రాలు అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా సక్రమంగా అందించాలి..

**మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాలు**
**జగిత్యాల: జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా, నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్లను వెంటనే షిఫ్ట్ చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాకు త్రీఫేజ్ విద్యుత్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తాగునీటి సరఫరా, ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉదయం 3 గంటల వరకు




త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల మెడికల్ కాలేజీ చుట్టూ చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది నుంచి కాంట్రాక్టర్ విద్యుత్ స్తంభాల తరలింపునకు ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ, ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా చూడాలని సూచించారు. రైతులు, గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పొలాల్లో, గ్రామాల్లో వంగిపోయిన, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి వెంటనే మార్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఈ సుదర్శనం, డీఈ గంగారం, ఏడీఈలు జవహర్ నాయక్, సిందూర్ శర్మ, ఎస్ఏఓ శ్రీనివాస్, ఏఈలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

**ధర్మారం :జూన్ 27 (తెలంగాణ వాణి)**
ధర్మారం మండలం లోని కమ్మరిఖన్ పేట గ్రామానికి చెందిన మత్తునూరి లక్ష్మి, పులిపాక స్రవంతి లు గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్నారు. వారి ఆర్థిక స్థోమత బాగోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి స్థానిక సర్పంచ్ ఇరుగురాల మహేష్ తీసుకువెళ్లగా స్పందించిన ఆయన వెంటనే ఇద్దరికీ తల 60 వేల రూపాయలు మొత్తం 1,20,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించారు. అట్టి చెక్కులను శనివారం స్థానిక సర్పంచ్ ఇరుగురాల మహేష్ బాధితుల ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మంత్రికి బాధితులు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇట్నేని మహేందర్, నాయకులు బేక్కం అంజయ్య, వార్డ్ సభ్యులు ముత్తునూరి యాదగిరి పాల్గొన్నారు.




# అంగన్ వాడి పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ

**రాయికల్:జూన్ 27(తెలంగాణ వాణి):**
రాయికల్ మండలం లోని కొత్తపేట అంగన్వాడి 2 కేంద్రంలో శనివారం రోజున రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఓ జయప్రద ఆధ్వర్యంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల ఐసిడిఎస్ సిడిపి ఓ జయప్రద మాట్లాడుతూ అంగన్వాడి విద్య పిల్లల పట్ల పునాదిగా ఉంటుందని,స్కూల్ల లో పిల్లలకు విద్య మెదడుపై భారం పడకుండా ఆడుతూ పాడుతూ అంగన్వాడిలో విద్య అందిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు అంజయ్య,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి,ఉప సర్పంచ్ తునికి రంజిత్,కార్యదర్శి రాజేష్, ప్రధానోపాధ్యాయులు శ్రావణ్ కుమార్,గోపాల్ రావు, ఉపాధ్యాయులు కృష్ణా హరి,అంగన్వాడీ టీచర్లు అనురాధ,లలిత ఆయమ్మలు బుచ్చమ్మ, శంకరమ్మ,తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**ఇబ్రహీంపట్నం జూన్ 27 /తెలంగాణ వాణి విలేకరి/**
ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వనజ సూచించారు. శనివారం ఆరోగ్యకార్యకర్తలు,ఆశ కార్యకర్తలకు పల్స్ పోలియో కార్యక్రమం గురించి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 3500



ఉన్నారని, 28 పల్స్ పోలియో బూతులలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఆదివారం రోజు బూత్ లెవెల్ లో, సోమ మంగళ వారాల్లో వాలంటీర్స్ ఇంటి ఇంటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్



**జగిత్యాల: జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల మండలంలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన ముత్తునూరి నీరజ--రాజు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి చీరను కానుకగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు గృహ వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ అంకం సతీష్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టణానికి పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**
**జమ్మికుంట, జూన్ 27: (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ తెలిపారు. పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో ఖాళీ స్థలాలు, రెండు రోడ్లు కలిసే కూడళ్ల వద్ద కొందరు చెత్తాచెదారం వేస్తున్న ప్రదేశాలను గుర్తించి, వాటిని పరిశుభ్రపరిచి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలో 30వ వార్డులోని పీఏసీఎస్ కార్యాలయం సమీపంలో చెత్త వేస్తున్న ప్రదేశంలో స్థానిక మహిళలతో కలిసి మున్సిపల్ చైర్మన్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ఇంటింటి చెత్త సేకరణ కోసం సూపర్ క్యారీ వాహనాలు, ప్రధాన రహదారులపై ట్రాక్టర్ల ద్వారా చెత్తను క్రమం తప్పకుండా సేకరిస్తున్నప్పటికీ కొందరు ప్రజలు ఇంకా రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని సూచించారు. పరిసరాలను



పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఉండటంతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పట్టణ సుందరీకరణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, చెత్త వేసే ప్రాంతాలను పచ్చదన కేంద్రాలుగా మార్చేందుకు మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని, నాటిన మొక్కలను సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా నారాయణ, కటకం సంపత్, లెంకలపల్లి శరత్, స్థానిక వార్డు మహిళలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **బీరంగూడ మారుతి నగర్ కాలనీలో ఘనంగా**

**శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం**
**పటాన్ చెరు, జూన్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శనివారం నిర్వహించిన విగ్రహ, ధ్వజ స్తంభం ప్రతిష్టాపనల కార్యక్రమాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని



తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్య పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కొల్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి



**తెల్లాపూర్, జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కొల్లూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పుష్పాలంకరణను వైభవంగా నిర్వహించారు. దివ్య పుష్పాలంకరణలో అలంకరించబడిన స్వామివారు భక్తులకు కనువిందు చేశారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అర్చనలు, హారతులు నిర్వహించారు. శనివారం రోజున శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనం ఎంతో పుణ్యప్రదమని విశ్వసించే భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు స్వామివారి దివ్య దర్శనంతో ఆనందభరితులయ్యారు.

# తవక్లాపూర్ గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం

**గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య**
**డిండి జూన్ 27( తెలంగాణ వాణి ప్రతినిధి)**
తవక్లాపూర్ గ్రామంలో మూడు నెలల క్రితం రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రోడ్డు మొత్తం తవ్వి పనులను మధ్యలో నిలిపివేయడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. రెండు వారాల క్రితం కురిసిన వర్షాల కారణంగా ఆ గుంతలు పూర్తిగా నీటితో నిండిపోయాయి దీంతో వాహనదారులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల లోతు తెలియక ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, నిల్వ నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో దుర్వాసన వ్యాపించి, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గుంతలను మట్టితో పూడ్చే పనులు చేపట్టించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, గ్రామ





అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్యకి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**జగిత్యాల: జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మెన్ సందీప్ రావు, సర్పంచ్ రవీనా మహేశ్, నాయకులు బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, గంగన్న,గాదె శ్రీనివాస్, ఎ ఈ విజయ్,మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకం

**బొల్లారంలో ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



**పటాన్ చెరు, జూన్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

అమీన్పూర్ సర్కిల్ పరిధి లోని బొల్లారం డివిజన్ వార్డు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం సహాయక గ్రూపు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిర మహిళా శక్తి చీరలను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతిలో స్వయం సహాయక సంఘాలు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న రుణాలతో మరింత అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి, మాజీ జెడ్పీటిసి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి వ్యవస్థే పార్టీకి శ్రీ రామ రక్ష

**నాయకులు ఏజెంట్లతో ప్రత్యేక సమావేశం**

**ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి**



**పటాన్ చెరు, జూన్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

పార్టీకి వెన్నుముక లాంటి బూత్ స్థాయి వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పట్టభద్రుల ఎం ఎల్ సి అంజిరెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఉమ్మడి జిల్లా బి జె పి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ నెల 28, 29 వ తేదీ లలో జాతీయ పార్టీ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలంగాణలో పర్యటిస్తున్న దృష్ట్యా తీసుకోవలసిన చర్యల గురించి సమా వేశంలో చర్చించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రధాన అంశంగా అందరూ గుర్తుంచుకోవాలన్నారు. , ఓటరు నమోదు ప్రక్రియపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ అధ్యక్షుల పర్యటనను విజయ వంతం చేసేందుకు కార్యకర్తలంతా సంసిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, నూతన ఏస్ సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు. నూతన ఎస్ టీ మోర్చా అధ్యక్షులు సుభాష్. నూతన ఓ బి సి మోర్చా అధ్యక్షులు కోణం విఠల్, ప్రవీణ్ రెడ్డి . భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 2కే రన్ నిర్వహణ

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**






**నల్గొండ జూన్ 27( తెలంగాణ వాణి ప్రతినిధి )**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలో మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ మరియు జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా ప్రజల్లో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ఎన్.జి. కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు 2 కిలోమీటర్ల రన్ (2కె రన్ ) నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఐఏఎస్ , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించి, విద్యార్థులు, యువత, పోలీసు అధికారులు మరియు ప్రజలతో కలిసి రన్‌లో పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును విస్తరించాలి

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందించిన రైల్వే సాధన సమితి సభ్యులు**



**పటాన్ చెరు, జూన్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

మియాపూర్--పటాన్‌చెరు--ఇస్నాపూర్ వరకు హైదరాబాద్ మెట్రో ఫేజ్--2ను విస్తరించాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, రైల్వే సాధన సమితి అధ్యక్షుడు సత్యనారాయణ అలియాస్ సత్తన్న వినతి పత్రం సమర్పించారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్--2 లో మియాపూర్ నుండి పటాన్ చెరు మీదుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ వరకు మెట్రో మార్గాన్ని విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ సంగారెడ్డి ఎమ్మెల్యే సత్తన్న ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి శనివారం నాడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సత్తన్న మాట్లాడుతూ, హైదరాబాద్ మెట్రో ఫేజ్--2కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందించడం స్వాగతించ దగ్గ విషయమని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం సాధించి మెట్రో ప్రాజెక్టుకు ఆమోదం లభించేలా చేసిన కృషిలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హయాంలో మియాపూర్--పటాన్‌చెరు--ఇస్నాపూర్ వరకు మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఫేజ్--2లో ఈ మార్గాన్ని ఐక్రిసాట్ వరకు మాత్రమే ప్రతిపాదించడం వల్ల పటాన్‌చెరు పట్టణం, ఇస్నాపూర్ మున్సిపాలిటీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలు పూర్తిస్థాయిలో నెరవేరే అవకాశం ఉండదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పటాన్‌చెరు--పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం, ఐఐటీ హైదరాబాద్, గీతం యూనివర్సిటీతో పాటు అనేక విద్యాసంస్థలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న నివాస ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని మియాపూర్--పటాన్‌చెరు--ఇస్నాపూర్ మెట్రో కారిడార్ అత్యంత అవసరమని వివరించారు. ఈ మెట్రో మార్గం అమలులోకి వస్తే వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, అలాగే సంగారెడ్డి, జహీరాబాద్, తో పాటు పొరుగు కర్ణాటక ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుందని, జాతీయ రహదారి--65పై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు కాలుష్యం తగ్గి ప్రజా రవాణా మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజల అవసరాలు, పారిశ్రామికాభివృద్ధి, విద్యార్థులు మరియు ఉద్యోగుల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మియాపూర్--పటాన్‌చెరు మీదుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ వరకు మెట్రో మార్గాన్ని ప్రతిపాదించి, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ మార్గాన్ని హైదరాబాద్ మెట్రో ఫేజ్--2లో చేర్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తగిన ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే సత్తన్న కోరారు. ఈ కార్యక్రమంలో మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక సభ్యులు రుద్రారం శంకర్, మెట్టు శ్రీధర్, సురేందర్, సాయితేజ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి శ్రీకారం

**- రూ.351 కోట్లతో మహత్తర పనులకు ప్రారంభం**



**భద్రాచలం, జూన్ 27(తెలంగాణ వాణి)**

: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి పనులకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ. 351 కోట్లు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా, ప్రాచీన శిల్పకళా వైభవం ప్రతిబింబించేలా చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రాచలం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, యువ నాయకులు మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు. అధికారులు మరియు ప్రజలతో కలిసి రన్‌లో పాల్గొన్నారు.

# కేసీఆర్ విజన్‌తోనే తెలంగాణ అభివృద్ధి

**బీఆర్ఎస్ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తా : సౌజన్య**




**చర్ల, జూన్ 27 (తెలంగాణ వాణి)**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, ఆయనపై ఉన్న అభిమానంతో తన సొంత ఖర్చులతోనే బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ నాయకురాలు సౌజన్య తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ అందించిన నాయకత్వం చిరస్మరణీయమని, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి చర్యలు తనను ఎంతో ప్రభావితం చేశాయని ఆమె పేర్కొన్నారు. రైతులు, మహిళలు, పేదలు, విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చాయని అన్నారు. ప్రస్తుతం పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన సౌజన్య, గ్రామ గ్రామాన తిరుగుతూ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న 2029 ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని, ఆ దిశగా పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. కేసీఆర్ చూపిన మార్గంలో నడుస్తూ పార్టీ విజయానికి తన వంతు బాధ్యత నిర్వర్తిస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే బీఆర్ఎస్‌కు మళ్లీ ప్రజాదరణ పెరుగుతుందని, తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని సౌజన్య అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తూ భవిష్యత్తులో మరింత బలోపేతం అవుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## యజమానులకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

**16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ**



**కొత్తగూడెం, జూన్ 27 (తెలంగాణ వాణి)**

కార్పొరేషన్ పరిధిలోని రామవరం విజయవాడ హైవేపై 16వ డివిజన్ పరిధిలో చేపడుతున్న కాలువ నిర్మాణం షాప్ యజమానులకు నష్టం కలగకుండా చేపట్టాలని 16 వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ నగర కమిషనర్ సుజాత కి విన్నవించారు. శనివారం నేషనల్ హైవే పై చినుకు పడితే ఆ ప్రాంతం చెరువు లాగా మారి పాదచారులకు, వెహికల్ పై వెళ్లే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రతి రోజు శానిటేషన్ సిబ్బంది ఆ నీటిని క్లియర్ చేసేందుకు గంటల కొద్ది సమయం వెచ్చించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కూనం సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నగర కమీషనర్ కి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. దానిలో భాగంగా కమీషనర్ ఆ ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు మధ్య నుండి 50 మీటర్లు లో కాలువ నిర్మాణం చేపట్టాలని మార్కింగ్ ఇచ్చారు. దీనిపై కార్పొరేటర్ మునిగడప పద్మ కమిషనర్ కి 47 మీటర్లలో కాలువ నిర్మాణం చేపట్టి షాపు యజమానులకు ఆర్థిక ఇబ్బంది కలగకుండా చూడాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్ భవిష్యత్తులో నేషనల్ హైవే ఆరు లైన్ల రోడ్డు జరిగే క్రమంలో అప్పుడు నష్టపోవాల్సి వస్తది అని, ఇప్పుడు 50 మీటర్లు పెట్టుకుంటే అప్పుడు నేషనల్ హైవే వారు ఆలోచిస్తారని లేదంటే రెండుసార్లు నష్టపోవాల్సి వస్తుందని కమిషనర్ తెలిపారు. ఒకసారి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. వ్యాపారస్తులు కూడా మాకు నష్టం కలగకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని కమిషనర్ ను వేడుకున్నారు. అనంతరం గోధుమ వాగుపై గుంటలను పూడ్చాలని కార్పొరేటర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కమిషనర్ నాలుగైదు రోజుల్లో రోడ్డు రిపేర్ చేస్తామని తెలిపారని ఆమె అన్నారు. కమిషనర్ వెంట ఏ ఈ బి శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ గుంటి శ్రవణ్, మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకటేశ్వర్లు, జవాన్లు ప్రభుదాసు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రఘునాథ పురంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**రాజపేట,జూన్ 27 (తెలంగాణ వాణి విలేకరి)**

మండలంలోని రఘునాథపురం గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో ఉపాధి హామీ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో చేపట్టిన ఈ పనులను గ్రామ సర్పంచ్ సంతోష్, ఉపసర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని,ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వలతో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుడిగే పెంటయ్య గౌడ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శాతవాహన పరిధిలో డిగ్రీ దోస్త్ మూడవ విడత అడ్మిషన్స్

**శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో దోస్త్ మూడో విడతలో 8,394 సీట్ల కేటాయింపు**

**కరీంనగర్, జూన్ 27 (తెలంగాణ వాణి)**




శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా మొత్తం 37,620 సీట్లకు గాను తొలి విడతలో 3,365,రెండో విడతలో 2,949,మూడో విడతలో 8,394 సీట్లు కేటాయించి నట్లు దోస్త్ కోఆర్డినేటర్ డా. జాఫర్ జరీ తెలిపారు. మూడో విడతలో కేటాయిం చిన 8,394 సీట్లలో,ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 1,160 మంది విద్యార్థులకు సీట్లు లభించ గా,మూడు ప్రభుత్వ అటాన మస్ డిగ్రీ కళాశాలల్లో 1,478 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. అలాగే ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో 5,726 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు 04 జులై 2026 లోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేసి తమ సీట్లను రిజర్వ్ చేసుకో వాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయని పక్షంలో కేటాయించి న సీట్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

## దారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గం



**కరీంనగర్, జూన్ 27 (తెలంగాణ వాణి)**

శాత వాహన విశ్వవిద్యాలయం ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం అసోసి యేషన్ గౌరవాధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తమ బాధ్యతల స్వీకరణ అనంతరం సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా, సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా గౌరవాధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, ఉద్యోగుల ప్రయోజనాలే లక్ష్యంగా ఐకమత్యంతో పనిచేయాలని సూచించారు. అసోసియేషన్ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షే మానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియే షన్ అధ్యక్షుడు అంజాద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మీస మాధురి, ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్ రావు, కమల్ సింగ్, కోశాధికారి సాజిద్ పాషా, సంయుక్త కార్యదర్శులు డి.సంధ్య, కోట శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మరియు పలువురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షునికి ఘన సన్మానం

**-కార్యకర్త స్థాయి నుండి అధ్యక్షుడిగా ఎదగడం అభినందనీయం: కుమారస్వామి**



**ఎండపల్లి జూన్27(తెలంగాణ వాణి)**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు 16వ వార్డు కౌన్సిలర్ దుమాల రాజు కుమార్‌ను శనివారం ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ చెన్న కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజు కుమార్ నివాసంలో జరిగిన ఈ భేటీలో శాలువా కప్పి ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెన్న కుమారస్వామి మాట్లాడుతూ.. వార్డు కౌన్సిలర్‌గా ప్రజలకు నిరంతరం సేవలందిస్తూనే, మరోవైపు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రాజు కుమార్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా దుమాల రాజ్ కుమార్ ఎదిగిన తీరు ఎంతోమందికి ఆదర్శప్రాయమని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## నూతన డీఈఓ సుశీంద్ర కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘం తెలంగాణ నాయకులు

**నల్లగొండ, జూన్ 27( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నల్లగొండ జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సుశీంద్ర కుమార్ ని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ కుమార్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా డీఈఓకి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాన్ని సమర్పించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కోసం బ్యాంకుల సీఎస్ఆర్ నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను పాఠశాల ఆవరణలో తప్పనిసరిగా ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్వహించాలని డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ విద్య బలోపేతం కోసం విద్యాశాఖతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివ తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు ప్రశాంతి యాదవ్ రాష్ట్ర కార్యదర్శి బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయం వెలుపల పిండం.. ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు




**పటాన్ చెరు, జూన్ 27 (తెలంగాణ వాణి రిపోర్టర్):**
గర్భాశయం వెలుపల పిండం పెరగడం (ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ)తో తీవ్ర అంతర్గత రక్తస్రావానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 34 ఏళ్ల మహిళకు చందానగర్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. సకాలంలో చికిత్స అందించడంతో ఆమె పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు. ఈ విషయాలను శనివారం మెడి కవర్ హాస్పిటల్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వెల్లడించారు. కొన్ని రోజులుగా నెలసరి ఆలస్యం, తీవ్రమైన కడుపు నొప్పి, నీరసం, అస్వస్థతతో బాధపడుతున్న మహిళను కుటుంబ సభ్యులు అత్యవసరంగా ఆసుపత్రికి తరలించారు. నిర్వహించిన పరీక్షల్లో గర్భాశయం వెలుపల పిండం పెరగడంతో పాటు ఫెలోపియన్ ట్యూబ్ పగిలిపోవడం వల్ల కడుపులో భారీగా రక్తస్రావం జరిగినట్లు వైద్యులు గుర్తించారు. పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో వెంటనే రక్తాన్ని సమకూర్చి అత్యవసర శస్త్రచికిత్స చేపట్టారు. డా. భవ్య నేతృత్వంలోని ప్రసూతి, గైనకాలజీ వైద్య బృందం పగిలిపోయిన ఫెలోపియన్ ట్యూబ్‌ను తొలగించి కడుపులో పేరుకుపోయిన రక్తాన్ని తొలగించి రక్తస్రావాన్ని పూర్తిగా నియంత్రించింది. అనంతరం డా. రాజు ఆధ్వర్యంలోని క్రిటికల్ కేర్ బృందం ఐసీయూలో చికిత్స అందించింది. వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితో మహిళ ఆరోగ్యం క్రమంగా మెరుగుపడి పూర్తిగా కోలుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ మహిళల ప్రాణాలకు ముప్పు కలిగించే అత్యవసర పరిస్థితి అని తెలిపారు. నెలసరి ఆలస్యం, తీవ్రమైన కడుపు నొప్పి, తలతిరగడం, బలహీనత వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని సకాలంలో గుర్తించి అత్యవసర చికిత్స అందిస్తే ప్రాణాపాయాన్ని నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్



**మంచిర్యాల,జూన్ 27 (తెలంగాణ వాణి):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 37, 51, 40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. జూలై 24వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని, ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బి ఎల్ ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు. సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బి ఎల్ ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ సర్కిల్ కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం

**కరీంనగర్/తిమ్మాపూర్, జూన్ 27 (తెలంగాణ వాణి)**
పోలీస్ శాఖలో పరిపాలనా దక్షత, పారదర్శకతను పెంపొందించే భాగంలో భాగంగా శనివారం నాడు తిమ్మాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాల యంలో వార్షిక తనిఖీలను సీపీ గౌస్ ఆలం నిర్వహిం చారు.ఈ సమగ్ర సమీక్షలో కార్యాలయ రికార్డుల నిర్వ హణ,పెండింగ్ కేసుల పురో గతి,మరియు ప్రజల ఫిర్యా దుల పరిష్కార ప్రక్రియల సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా కార్యాల య ప్రాంగణంలోని అంతర్గత, బాహ్య పరిసరాల పరిశుభ్రత ను సీపీ నిశితంగా పరిశీలిం చారు.కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు.తిమ్మా పూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరిధిలోని స్టేషన్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు మరియు వాటి దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే మూడు పోలీస్ స్టేషన్ల యిన తిమ్మాపూర్,ఎల్.ఎమ్. డి కాలనీ మరియు చిగురు మామిడిల పనితీరుపై సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహిం చిన



సీపీ శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్ర ణకు తీసుకోవాల్సిన ముంద స్తు జాగ్రత్తలు,మరియు స్థానిక సమస్యల పరిష్కారంపై చర్చించారు. ప్రస్తుతం సర్కిల్ పరిధిలోని అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందని,కేసుల దర్యాప్తు పురోగతి సంతృప్తి కరంగా ఉందని సీపీ పేర్కొ న్నారు.సుమారు నెల రోజుల క్రితమే బాధ్యతలు స్వీకరిం చిన కొత్త సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,అప్పుడే సర్కిల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యల ను స్వయం గా తెలుసుకుం టుండటాన్ని ఈ సందర్భంగా అభినందించారు. మరింత సమర్థవంతమైన, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ వ్యవస్థను అందించేందుకు డి.జి.పి జారీ చేసిన ఆదేశాలను ఈ తనిఖీల్లో భాగంగా చర్చించా మన్నారు .క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తూ, గ్రామాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు సీపీ జారీచేశారు.మొత్తంగా తిమ్మాపూర్ సర్కిల్ కార్యాల య పనితీరు మరియు సన్నద్ధత ప్రశంసనీయంగా ఉందని సీపీ సంతృప్తి వ్యక్తం చేస్తూ స్థానిక అధికారులు సిబ్బందిని ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్, ఎస్సైలు అన్వర్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలలకు స్నేహపూర్వక న్యాయ సేవలపై అవగాహన

**కరీంనగర్ టౌన్:జూన్ 27 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మంకమ్మతోట (ధన్గర్వాడి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు "బాలలకు స్నేహపూర్వక న్యాయ సేవలు (చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్)"అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి యస్.శివ కుమార్ అనుమతితో, కార్యదర్శి, న్యాయమూర్తి కే.రాణి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని బాలల న్యాయ సేవల విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు,ప్యానెల్ న్యాయవాదులు చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి,ఏ.కిరణ్ కుమార్,పెరుక రంగయ్య, బి.శాంతి కుమార్, టి.పాల్గొని అశ్విని మాట్లాడారు.బాలల హక్కులు, బాలల భద్రత, ఉచిత న్యాయ సేవలు,బాల్య వివాహాల నివారణ,యాసిడ్ దాడుల బాధితులకు చట్టపరమైన రక్షణ,పోక్సో చట్టం--2012 లోని ముఖ్య



నిబంధనలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు.జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేసిన లీగల్ సర్వీసెస్ యూనిటీ ఫర్ చిల్డ్రన్ గురించి వివరించారు. ప్రమాదంలో ఉన్న పిల్లలను గుర్తించి వారికి ఉచిత న్యాయ సహాయం,కౌన్సెలింగ్,రక్షణ, పునరావాసం అందించడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా అవసరమైన సేవలు అందించడంలో లీగల్ సర్వీసెస్ యూనిటీ ఫర్ చిల్డ్రన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నల్సా అమలు చేస్తున్న వివిధ న్యాయ సేవా పథకాల ద్వారా అర్హులైన పిల్లలు, మహిళలు మరియు ఇతర వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సలహాలు, న్యాయ సహాయం, మధ్యవర్తిత్వ సేవలు, లోక్ అదాలత్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలపై ఎలాంటి వేధింపులు, దుర్వినియోగం లేదా హింస జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ –-1098కు సమాచారం అందించాలని కోరారు.ప్రతి చిన్నారి హక్కులను పరిరక్షించడం కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీలత, పారా లీగల్ వాలంటీర్ లు సంజయ్ కుమార్, శమీమ్, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలందరికీ అవగాహన తప్పనిసరి

- సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త మోసపూరిత తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,



**ఆదిలాబాద్, జూన్ : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను అనుసరిస్తూ ప్రజలను మోసగిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఆర్థిక సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయడం లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఆర్థిక సైబర్ నేరాల్లో "గోల్డెన్ అవర్" అత్యంత కీలకమని, వెంటనే ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్స్ ద్వారా మొబైల్ ఫోన్లను హ్యాక్ చేయడం, ఏఐ ఆధారిత వీడియో కాల్స్, వీడియో సందేశాల ద్వారా నమ్మబలికి డబ్బులు దోచుకోవడం వంటి కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే ఐపీవో , స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి, థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా పెట్టుబడులు పెట్టించి మోసం చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రిజిస్ట్రేషన్ ఫీజులు, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేయడం, తక్కువ వడ్డీతో ఎక్కువ మొత్తంలో రుణాలు మంజూరు చేస్తామని నమ్మబలికి మోసాలకు పాల్పడడం, ఆన్‌లైన్‌లో నకిలీ కస్టమర్ కేర్ నంబర్లను ఉంచి ప్రజల బ్యాంకు వివరాలు, ఓటీపీలు సేకరించి ఖాతాల నుంచి నగదు కాజేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు అపరిచితుల నుంచి వచ్చే లింకులు, ఏపీకె ఫైల్స్ డౌన్‌లోడ్ చేయకుండా, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీలు ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఈ వారం జిల్లాలో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన 12 ఫిర్యాదులు నమోదైనట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు :**
ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్లైన్లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి నిందితుడు బాధితుడి నుంచి విడతల వారీగా రూ.55,000 వసూలు చేశాడు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకుండా పోవడంతో బాధితుడు సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాడు.
ఉట్నూర్ నందు లోన్ ఫ్రాడ్ ప్రధానమంత్రి ముద్ర రుణం పేరుతో రూ.1 లక్ష రుణం మంజూరు చేస్తామని చెప్పి ప్రాసెసింగ్, ఇన్సూరెన్స్ ఛార్జీల పేరుతో రూ.6,770 వసూలు చేశారు. అనంతరం మరింత డబ్బు డిమాండ్ చేయడంతో బాధితుడు మోసాన్ని గుర్తించి ఫిర్యాదు చేశాడు.
ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని చెప్పి నిందితుడు బాధితుడి కార్డు వివరాలు సేకరించాడు. అనంతరం బాధితుడి అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి నగదు డెబిట్ కావడంతో 1930కు ఫిర్యాదు చేశారు.
సోషల్ మీడియా ద్వారా పరిచయమైన వ్యక్తి బాధితుడి ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశాడు. బాధితుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

## మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం

**మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల--కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు**

**ఆదిలాబాద్, జూన్ : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మైనార్టీ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు ఆధునిక వసతులు కల్పించి, వారిని అన్ని రంగాల్లో పోటీతత్వానికి సిద్ధం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడలో రూ.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల--కళాశాల (బాలుర) భవనాన్ని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నూతన భవనంలోని తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను మంత్రులు పరిశీలించారు.






విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.మైనార్టీ విద్యార్థులు విద్యనే ఆయుధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. విద్యా రంగంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని మైనార్టీ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన వసతి, ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన బోధనా వాతావరణాన్ని అందిస్తోందని తెలిపారు. ఇలాంటి విద్యాసంస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని అన్నారు.
అనంతరం కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, శాసనసభ్యుడు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**కొంగరి వెంకట మావో**

**కొమురవెల్లి, జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని సిద్దిపేట జిల్లా తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ రైతు సంఘం కొమురవెల్లి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల ధరలను తగ్గించాలని, యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులపై వ్యవసాయ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు. ప్రభుత్వాల విధానాల వల్ల రైతులకు వ్యవసాయం భారంగా మారిందని, గిట్టుబాటు ధరలు, సబ్సిడీలు, బోనస్‌లు అందించడంలో నిర్లక్ష్యం జరుగుతోందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్‌తో పాటు పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు



**నిర్మల్, జూన్ 27(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్స్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)పై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావు గారు శనివారం తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ బి. ఎల్ ఏ లు , సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరై ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ సదస్సు ద్వారా ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణలపై పార్టీ శ్రేణులకు స్పష్టత కల్పించనున్నట్లు తెలిపారు.

## ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మహిళా సంఘాల భవనం శంకుస్థాపన

**రాజాపేట జూన్: 27(తెలంగాణ వాణి విలేఖరి)**
మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం ప్రక్కన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో స్వయం సహాయక సంఘాల సమైక్య భవనం (మహిళ భవనం) మరియు నమిలె చౌరస్తా కొండ మార్కండేయ్య ఇంటి నుండి కందకము వరకు అండర్ డ్రైనేజి (అంతర్గత మురికి కాలువ) నిర్మాణం చేయడానికి శంకుస్థాపన ఈచేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కోయ మధు ఉప సర్పంచ్ నమలె కేదారి వార్డ్ సభ్యులు, అఖిల పక్ష నాయకులు, మహిళ సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**మందమర్రి జూన్ 27 (తెలంగాణ వాణి విలేకరి)**
కార్మికుల హక్కులు సంక్షేమం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టి బి జి కె ఎస్ ఏరియా ఉఫా ధ్యక్షులు మేడిపల్లి సంపత్, ఓ. రాజశేఖర్,పేర్కొన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి మూడు నెలలకు ఒకసారి మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఒక మెడికల్ బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయం లో అనేక మంది యువ కార్మి కులకు ఉద్యోగ అవకాశం కల్పించామని అన్నారు. వంద మాస్టర్ల పేరుతో అనేక మంది కార్మికులను ఉద్యోగాలనుండి తొలగించారని అన్నారు. ఎన్నికల ముందు కార్మికులకు 250 గజాల స్థలం, పది లక్షల ఋణం అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి అమలు చేయలేదని ఆరోపించారు. నియోజక వర్గంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు 45 వేల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా దాని ఊసే లేదని అన్నారు. బి ఆర్ ఎస్ హాయం లోనే కార్మికులకు అనేక హక్కులు, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని సింగరేణి పరిరక్షణ, సంక్షేమం కోసంజులై 01 స్థానిక ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో చేపట్టే సమావేశానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరు అవుతున్నారని ఈ కార్యక్రమానికి కార్మికులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సమావేశం లో బి ఆర్ ఎస్ నాయకులు బండారి సూరిబాబు, బత్తుల శ్రీనివాస్, బూపెల్లి కనకయ్య, తోట సురేందర్ బట్టు రాజకుమార్, పల్లె నరసింహులు, ఎం డి. అబ్బాస్, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా.

**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వద్దేపల్లి వెంకటరమణ.**



**హుస్నాబాద్ జూన్ 27(తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వద్దేపల్లి వెంకటరమణను హుస్నాబాద్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఆరాధ్య దైవం శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలుతెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి కులానికి చెందిన వ్యక్తి హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవిలో ఎంపిక కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి పద్మశాలి సంఘానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అవసరాలను తీసుకెళ్లి సహకారం అందించాలని వెంకటరమణను కోరారు. సన్మానానికి స్పందించిన వద్దేపల్లి వెంకటరమణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవిని బాధ్యతగా స్వీకరించానని అన్నారు. పద్మశాలి సంఘానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని, దీనిని తన బాధ్యతగా కాకుండా సంఘానికి చేసే సేవగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘంఅధ్యక్షుడు బూర్లరాజయ్య, హుస్నాబాద్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ కొండ రజిత సత్యనారాయణ, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు వెల్దండి లక్ష్మీపతి, చేనేత రాష్ట్ర నాయకుడు గాజుల భగవాన్, పట్టణ ఉపాధ్యక్షుడు గూళ్ల కనకయ్య, పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు వద్దేపల్లి అరుణ, పంతం కన్యాకుమారి, హుస్నాబాద్ పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన గోలి లింగాల సర్పంచ్



**నాగిరెడ్డిపేట మండలం జూన్ 27:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని గోలి లింగాల గ్రామ సర్పంచ్ శనివారం రోజున తన ఇద్దరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు చేర్పించి ఆదర్శంగా నిలిచారు . ఈ సందర్భంగా సర్పంచ్ రోజా మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి ప్రభుత్వం నుండి పాఠశాలకు అందుతున్న అన్ని రకముల సౌకర్యాలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు . అలాగే విద్యార్థులకు విలువైన విద్యను అందించడానికి అనేక రకాల శిక్షణలను పొంది ఉన్నారని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలు చదివిన విద్యార్థులకు 10వ తరగతి అనంతరం ట్రిబుల్ ఐటీ లాంటి ఉన్నత విద్యను చదవడానికి ముందుగా ప్రభుత్వ పాఠశాలలు చదివిన విద్యార్థులకు ముందు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య , ఉపాధ్యాయ సిబ్బంది , గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

## అకాల మృతిపై సంతాపం.. సురేష్ చిత్రపటానికి నివాళులు

**జమ్మికుంట, జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి):**


అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన జమ్మికుంట పట్టణానికి చెందిన పోల్సాని సమ్మారావు కుమారుడు పోల్సాని సురేష్ కుటుంబాన్ని హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ ప్రజాప్రతినిధులు శనివారం పరామర్శించారు. హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్ బాధిత కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సురేష్ అకాల మరణం కుటుంబానికి తీరని లోటని, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి.**
**హుస్నాబాద్ జూన్ 27 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయానికి ప్రజలు తమ అవసరాల కోసం వస్తే రోజుల తరబడి తిప్పుకోవడం తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోని పరిష్కారం చూపడం లో పూర్తిగా నిర్లక్ష్యంగా మున్సిపల్ అధికారులు వ్యవరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజక వర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. వారు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యల మీద ప్రభుత్వ కార్యాలయనికి వస్తే కనీసం మర్యాదగా మాట్లాడే పరిస్థితి లేదని,మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వలనే పట్టణంలో అక్రమ కట్టడాల నిర్మాణలుజరుగుతున్నాయని, అభివృద్ధి



పనుల్లో భాగంగా సి సి రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులు నాణ్యమైన పనులు జరగడం లేదని, దీని వలన ప్రభుత్వం సొమ్ము అంత వృధా అవుతుదని అన్నారు. హుస్నాబాద్ పట్టణం లో అక్రమ ఇంటి నిర్మాణలు జరుగుతున్నాయని ప్రజలు పిర్యాదులు చేస్తే కనీసం టౌన్ ప్లానింగ్ అధికారి ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని, పట్టణం లో అక్రమ లే అవుట్లు వెలుస్తుంటే కనీసం వారి పై చర్యలు తీసుకునే పరిస్థితి లేదని, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టణ సమస్యలను పట్టించుకోకపోవడం వలనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రజల సమస్యలు పట్టించుకోని మున్సిపల్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని, సక్రమంగా పనిచేయని మున్సిపల్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యాస శ్రీనివాస్,బొజ్జ హరీష్, గూడ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు..నాలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి**
**జగిత్యాల: జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



చెరువులు, నాలాల ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. జగిత్యాల పట్టణ సరిహద్దులోని మోతే, తిమ్మాపూర్, ముప్పాల చెరువుల ముంపు ప్రాంతాలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లు, నాలాల ఆక్రమణలను తొలగించి, పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ మేరకు శనివారం నాడు జిల్లా కలెక్టర్‌కు ఆయన ఒక లేఖ రాశారు. చెరువులు, కుంటలు, వాగులు, నాలాలు, వాటి బఫర్ జోన్‌లను ఆక్రమణల నుంచి రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని చెబుతున్నప్పటికీ, జగిత్యాల పట్టణ పరిధిలోని మోతే, తిమ్మాపూర్, ముప్పాల చెరువుల వద్ద పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల పాత రెవెన్యూ కార్యాలయ భవనం కూల్చివేత ద్వారా వచ్చిన శిథిలాలు, మట్టి, మొరం వంటి వ్యర్థాలను చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధి, బఫర్ జోన్‌లు, అనుబంధ నాలాల ప్రాంతాల్లో పోస్తున్నట్లు పత్రికల్లో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు దారితీశాయని పేర్కొన్నారు. ఈ చర్యలు చెరువుల సహజ స్వరూపాన్ని దెబ్బతీయడమే కాకుండా, భవిష్యత్తులో వరద ముప్పు, పర్యావరణ సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందన్నారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలోనే కాకుండా, అనంతరం కూడా పలు సందర్భాల్లో చెరువులు, నాలాలు, వాగుల ఆక్రమణల అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఆశించిన స్థాయిలో స్పందన లేదని విచారం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న మోతే చెరువు, అనుబంధ వాగు, నాలాలు, తిమ్మాపూర్, ముప్పాల చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో జరుగుతున్న ఆక్రమణలను వెంటనే గుర్తించి, చెరువుల ప్రాంతాల్లో వ్యర్థాలను డంప్ చేస్తున్న వారిపై రెవెన్యూ, క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటికే చెరువులు, వాగులు, నాలాల ముంపు ప్రాంతాల్లో పోసిన శిథిలాలు, మట్టి, మొరం తదితర వ్యర్థాలను పూర్తిగా తొలగించి, సహజ నీటి ప్రవాహ వ్యవస్థను పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు.

# ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



- 115 వాహనాలు సీజ్
- నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై కఠిన చర్యలు
- ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి

**కరీంనగర్:జూన్ 27 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు,నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిం చారు. శనివారం వన్‌టౌన్ కార్నర్ వద్ద చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్లు, తప్పుగా అమర్చిన నంబర్ ప్లేట్లు,అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్,అంజ య్య తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 115 వాహనా లను సీజ్ చేశారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం సంబంధిత నిబంధనల మేరకు జరిమానాలు విధించ డంతో పాటు,వాహన దారులకు ట్రాఫిక్ నిబంధ నలపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడు తూ ప్రతి వాహనానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా స్పష్టంగా కనిపించే హైసెక్యూ రిటీ రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్లను మార్చడం,స్టిక్కర్లు లేదా ఇతర డిజైన్లతో నంబర్లు కనిపించకుండా చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహ నాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘు నలపై ప్రత్యేక తనిఖీ నిరం తరం కొనసాగుతాయని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్,అంజ య్యతో పాటు ట్రాఫిక్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో 4వ రోజున సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారుల భారీ నిరసన

**కొత్తగూడెం సింగరేణి, జూన్ 27 (తెలంగాణ వాణి)**
బొగ్గు గనులలో పనిచేస్తున్న అధికారుల సంఘం( సీఎంఓ ఏఐ) ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి జీఎం కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి "ప్ల "కార్డులు చేతబట్టి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం 4 వ రోజుకూడా అధికారులు ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అధికారుల శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని, అధికారుల గౌరవం కాపాడాలని, సింగరేణి భవిష్యత్తును బలోపేతం చేయాలని నినాదాలు చేశారు. సింగరేణిలో కోల్ ఇండియా తరహాలోనే పే అప్ గ్రేడేషన్ చేయాలని, 2017 వేతన సవరణ నష్టాన్ని సరిచేస్తూ పే అప్ గ్రేడేషన్ తోపాటు తమ వేతనాల్లో భాగమైన 2022,2023 పర్ఫామెన్స్ రిలేటెడ్ పే (పిఆర్పిని) పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పారదర్శకంగా, పదోన్నతులు బదిలీలు పోస్టింగ్ లపాలసీని అమలు



చేయాలన్నారు. సింగరేణి భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే ఈనెల 30వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్టు తెలియచేసారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఎంఓఏఐ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**మందమర్రి జూన్ 27 (తెలంగాణ వాణి విలేకరి)**
రైతులను మోసం చేస్తూ లాభాలు గడించడమే ధ్యేయంగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మందమర్రి పోలీసులు వ్యవసాయ శాఖ అధికా రులు సంయుక్తంగా జరిపి న తనిఖీల్లో పట్టుకున్నా రు. నిందితుల నుండి సుమారు 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలతో పాటు, రవాణాకు ఉప యోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపిన వివ రాల ప్రకారం ?మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, సిబ్బంది మందమర్రి పోలీసులు కలిసి శనివా రం అందుగులపేట్ శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్ప దంగా రెండు బైక్‌లపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తు లను ఆపి విచారించగా నకిలీ విత్తనాల గుట్టు రట్టయినట్లు తెలిపారు.

**-అరెస్ట్ అయిన వారిలో**
మాకినేని రాఘవేంద్ర (39), పాత మంచిర్యాల.
కట్ట నరేష్ (41), బురద గూడెం, మందమర్రి.
పుట్టగంటి పవన్ కుమార్ (39), బురదగూడెం, మందమర్రి ఉన్నారు.



నకిలీ పత్తి విత్తనాలు ఎటువంటి సర్టిఫైడ్ లేబు ల్స్, బిల్లులు లేని 100 కిలోల లూజ్ పత్తి విత్త నాలు. అపాచీ బైక్, టీవీ ఎస్ బైక్ లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.
అమాయక రైతులను నకిలీ విత్తనాలతో ముంచే ఇలాంటి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుం టామని పోలీసులు, వ్యవ సాయ శాఖ అధికారులు హెచ్చరించారు. ?రైతులకు నష్టం చేకూరుస్తూ, అక్ర మంగా నకిలీ విత్తనాలను రవాణా చేస్తున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్ఐ నరేష్ పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేష్ , చైతన్య, మహేందర్, సంతోష్ లను ఉన్నతాధికారులు అభినందించారు.

## బిక్నూర్ గ్రామ సంఘం వార్షిక మహాజనసభ సమావేశం

**ఎల్లారెడ్డి, జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్లారెడ్డి మండలంలోని బిక్నూర్ గ్రామ సంఘం వార్షిక మహాజనసభ సమావేశం గ్రామ సంఘం అధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం రామ్ నారాయణ్ గౌడ్ మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా పొందిన రుణాలతో చిన్న వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మండలంలోని 28 గ్రామ సంఘాల మహాసభలను జూలై 15లోపు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎం. స్వర్ణ, కార్యదర్శిగా కే. అనూషవ్వ, కోశాధికారిగా బి.



మంజులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సీసీ సంధ్య, వీఓఏ లక్ష్మి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎదురెదురు ద్విచక్ర వాహనాల ఢీ.. ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**అచ్చంపేట, జూన్ 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూరు మండలం అనంతవరం గ్రామ సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అనంతవరం గ్రామానికి చెందిన మిట్ట కడుపుల శ్రీనివాసులు (49), ఆర్మాపల్లి వెంకటయ్యతో కలిసి ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, లింగాల మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన అతినారపు వెంకటయ్య, డ్యాగ తిరుపతయ్య మరో ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్నారు. అనంతవరం గ్రామ సమీపంలో రెండు వాహనాలు ఢీకొనడంతో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో మిగిలిన ముగ్గురికి తల, చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు శ్రీనివాసులకు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.



## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం

**28 వ డివిజన్ కార్పోరేటర్ జల్లి శ్రీలక్ష్మి**



**కొత్తగూడెం, జూన్ 27 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్ రైటర్ బస్తి, గొల్లగూడెం, రైల్వే కాలనీలో శనివారం కార్పొరేటర్ జల్లి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని లక్ష్యంతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ నమోదు పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పోరేటర్ జల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రసాదించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు, ఓటు హక్కు అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా సంపూర్తిగా నింపి సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని, అప్పుడు మాత్రమే ఓటు హక్కు భద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎస్ఐఆర్ ఫారాలు నింపడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యావంతులైన యువకులు ముందుకు వచ్చి సక్రమంగా నింపేందుకు సహాయం చేసేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ కృష్ణవేణి,ఏజెంట్లు నవీన్, బంగారి హరి తదితరులు పాల్గొన్నారు.

## 58వ డివిజన్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమం

**పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఏమునూరి శివకృష్ణ**



**కొత్తగూడెం, జూన్ 27 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్‌లో ఓటర్ల నమోదు, ఎన్యుమరేషన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఏమునూరి శివకృష్ణ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని 141వ పోలింగ్ బూత్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బండారి రుక్మాంగదర్, మధు, నవీన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఆర్ఎస్ పార్టీ నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ (బీఎల్ఏ) బాలీ ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొని ఓటర్ల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

**మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**



**కొత్తగూడెం, జూన్ 27 (తెలంగాణ వాణి):**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా శనివారం 140, 141 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ల జాబితాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రుక్మాంగదర్ బండారి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను అందజేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యంగా నూతన ఓటర్లు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఓటరు ఒకే ప్రాంతంలో మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలని, రెండు చోట్ల ఓటు నమోదు చేసుకోవడం చట్టరీత్యా నేరమని రుక్మాంగదర్ బండారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 141, 142 బూత్‌ల బీఎల్ఓలు, బీఎల్ఏలు జ్యోతి, సుజాత, తిరుపతి, ప్రవీణ్‌లతో పాటు సమన్వయ కమిటీ సభ్యులు రుక్మాంగదర్ బండారి, ఏమునూరి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ భద్రత తగ్గించడం కక్షసాధింపే : కేటీఆర్

బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, మాజీ సీనియర్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రభుత్వం భద్రతను తగ్గించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 సంవత్సరాల పాటు ఐపిఎస్ అధికారిగా దేశానికి, సుమారు దశాబ్దం పాటు గురుకుల విద్యా సంస్థల ద్వారా పేద విద్యార్థులకు ఎన్నో సేవలందించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రత తగ్గించడం పూర్తిగా కక్షసాధింపు చర్యేనని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలను ప్రజల్లో ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందన్నారు. ఇప్పటికే పలుమార్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై హత్యాయత్నాలు జరిగాయని, తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన స్వయంగా వెల్లడించినప్పటికీ కావాలనే భద్రతను తగ్గించడం వెనుక కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గురుకుల విద్యా వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలను, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ప్రశ్నించడం, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిత్రుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడికి సంబంధించిన పోక్సో కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బలంగా స్పందించడం కూడా ఒక కక్షసాధింపు చర్యకు కారణమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను విరమించి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు భద్రతను వెంటనే పునరుద్ధరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఎలాంటి అపాయం జరిగినా దానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు.

# గోదావరి వరదలపై ముందస్తు చర్యలు చేపట్టాలి

- **మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
- **వరదల సన్నద్ధతలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయి**
- **జిల్లా కలెక్టర్ అంకిత్**






**భద్రాద్రి బ్యూరో, జూన్ 27 (తెలంగాణ వాణి)**
గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, వైద్యశాఖ మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని, జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భద్రాచలం--కూనవరం కరకట్ట పనులు మూడు సంవత్సరాలుగా పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ వద్ద వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నందున రహదారి ఎత్తు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను, మండల స్థాయిలో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించి వైద్యం, తాగునీరు, విద్యుత్, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజల రక్షణకు పోలీసు శాఖ సన్నద్ధంగా ఉందని, ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని కోరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వరదలకు ముందు, సమయంలో, అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధత అవసరమని, బూర్గంపాడు, అశ్వాపురం ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శేష్ట, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఆర్డీవో మధు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సింగరేణి ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

- **సింగరేణికి రావలసిన రు.56,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి**
- **12వ వేతన కమిటీ (జేబీసీసీఐ --12) ఏర్పాటుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలి**
- **సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( ఏబికే ఎంఎస్ --బీఎంస్)**





**కొత్తగూడెం సింగరేణి, జూన్ 27 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు యాజమాన్యం కూడా శ్వేత పత్రం విడుదల చేయాలని బిఎంఎస్ అనుబంధ ఏబికే ఎంఎస్ జాతీయ కార్యదర్శి నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ మెంబర్ పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం ఏరియాలోని వి.కె. వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికే ఎం ఎస్- బి ఎం ఎస్) ఆధ్వర్యంలో ఏరియా సెక్రటరీ కాసర్ల మోహన్ అధ్యక్షతన కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన ట్రాన్స్కో, జెన్కోసంస్థ లు సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు సుమారు రు.56,000 కోట్లకు చేరుకోవడం అత్యంత ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. భారీగా పేరుకుపోయిన బకాయిల ప్రభావం సంస్థ ఆర్థిక పరిస్థితిపై తీవ్రంగా పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలు, ఆధునికీకరణ కార్యక్రమాలు, కార్మికుల భద్రతపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గనుల్లో వినియోగిస్తున్న యంత్రాలు, పరికరాల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరికరాల కొనుగోలు వంటి కీలక కార్యక్రమాలు నిధుల కొరత కారణంగా ప్రభావితమవుతున్నాయని వ్యాఖ్యానించారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికుల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు సంస్థ ఆర్థిక పరిస్థితిపై యాజమాన్యం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, చాలా కాలంగా నిలిపివేయబడిన కార్పొరేట్ మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. గుర్తింపు, ప్రాంతీయ గుర్తింపు పొందిన సంఘాల నిర్లక్ష్య ధోరణి కారణంగా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని విమర్శించారు. మెడికల్ బోర్డు నిర్వహణ నిలిచిపోవడం కార్మికుల సంక్షేమానికి పెద్ద దెబ్బగా మారిందని పేర్కొన్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించే ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మార్చడం సరైంది కాదని అన్నారు. కొత్త ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని భ్రమలు కల్పిస్తూ, సింగరేణి నిధులతో సమావేశాలు నిర్వహించడం సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నదని విమర్శించారు.
యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 12వ వేతన కమిటీ ఏర్పాటుకు బిఎంఎస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కార్మికులను చైతన్యపరుస్తూ వివిధ ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు వెంటనే బొగ్గు మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలు పంపించి కమిటీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.గత 11వ వేతన సవరణలో కార్మికులకు 19శాతం 1శాతం కలిపి మొత్తం 20శాతం కనీస వేతన పెరుగుదల సాధించడంలో బి ఎం ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతే తమ సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్, బి. రామ్‌సింగ్, మొగిలిపాక రవి, కాసర్ల మోహన్, కోటేశ్వరరావు, అలీ ప్రకాష్, ఇనుపనూరి నాగేశ్వరరావు, రఘు, సురేష్ తదితర నాయకులు వి.కె. వర్క్‌షాప్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భామ్లు నాయక్ తండాలో వైభవంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ భూమి పూజ

**-భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, తండా ప్రజలు**



**పెద్దపల్లి :జూన్, 27(?తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా కన్నాల గ్రామ పరిధిలోని భామ్లునాయక్ తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో జరిగింది. మాజీ ఉపసర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శుభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పెద్దపల్లి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య తో కలిసి ప్రముఖ యూత్ కాంగ్రెస్ నాయకులు అలకుంట రాజేశం హాజరయ్యారు.

**శాస్త్రోక్తంగా భూమి పూజ.**
ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, భూమి పూజ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ...భక్తిభావం, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధించిన మార్గం ఎంతో ఆదర్శనీయమైనదని కొనియాడారు. తండా వాసుల దశాబ్దాల కల అయిన ఈ ఆలయ నిర్మాణం దిగ్విజయంగా పూర్తి కావాలని వారు ఆకాంక్షించారు.

**యువత ఎల్లప్పుడూ ముందుంటుంది అలకుంట రాజేశం**
ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు అలకుంట రాజేశం తండా యువత, ప్రజలతో కలిసి ఆలయ నిర్మాణ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. తండా ప్రజల సంక్షేమానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి యువత ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**
ఈ భూమి పూజ మహోత్సవంలో దొబ్బల తరుణ్, పాలకుర్తి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దండుగుల శ్రీకాంత్, దండుగుల రఘు, బానోతు కార్తీక్, అలకుంట శ్రీనివాస్, అలకుంట రాకేష్, తండా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక భక్తులు ,పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై కాంగ్రెస్ అవగాహన సదస్సు

**మురుమూరులో ఆటో డ్రైవర్లతో సమావేశం.**




**పెద్దపల్లి, జూన్ 27 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ ) కార్యక్రమంపై గ్రామ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటరు జాబితా సవరణ ప్రాముఖ్యతను వివరించిన అనంతరం మురుమూరు ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకుని చిన్నచిన్న కారణాలతో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ఓటు నమోదు, సవరణ లేదా ఇతర సందేహాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను సంప్రదిస్తే అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. మాజీ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు అమూల్యమైనదని అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎవ్వరూ తమ ఓటు హక్కును కోల్పోకూడదని సూచించారు. ప్రతి పౌరుడు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తన ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హుడైన ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె చందు, కాంగ్రెస్ నాయకులు మగ్గిడి రాకేష్, మాజీ ఉపసర్పంచ్ అనుమల్లా రాకేష్, బాణాల రవి, జూల విజయ్, జూల రవి, లంక మదనయ్య, మురుమూరు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

**కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్:జూన్ 27 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నగరపాలక సంస్థలో ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బూత్ లెవల్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఆన్‌లైన్ అప్‌లోడింగ్, ఫీల్డ్ స్థాయి సమస్యలపై వివరాలు తెలుసుకుని ప్రక్రియ వేగవంతానికి పలు సూచనలు చేశారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపట్టడంతో పాటు ఓటర్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కమిషనర్, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించి బీఎల్ఓలకు మార్గనిర్దేశం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిస్తూ, ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్లు సువార్త, ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహం పున: ప్రతిష్టాపన

**ఆంజనేయ స్వామి విగ్రహాన్ని దొంగిలించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే గంగుల కమలాకర్.**



**కరీంనగర్:జూన్ 27 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ నగరంలోని ఐదవ డివిజన్ బొమ్మకల్ శివారులోని రాజరాజేశ్వరి కాలనీలో కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హనుమాన్ విగ్రహాన్ని ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిం చి దుబ్బ పల్లిలో వదిలివేసి వెళ్లారు.విషయం తెలుసు కున్న కాలనీవాసులు దుబ్బపల్లి పరిసర ప్రాంతాల్లో హనుమాన్ విగ్రహం ఉందని గుర్తించి.ఆ విగ్రహాన్ని నేడు కాలనీకి తీసుకువచ్చారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే గంగుల దృష్టికి కాలనీవాసులు తీసుకెళ్లగా హనుమాన్ విగ్ర పున:ప్రతిష్టాపనకు తాను వస్తానని చెప్పి వర్షాన్నిసైతం లెక్కచేయకుండా వెళ్లి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ బొమ్మకల్ గ్రామపంచాయ తీగా ఉన్న సందర్భంలోనే సుమారు 1989వ సంవత్స రంలో 125వ సర్వే నెంబర్లో ప్లాటింగ్ చేశారని అప్పుడు కాలనీ ఏర్పడేందుకు ఫ్లాటింగ్ చేసిన స్థలంలో 10 శాతం భూమిని పాఠశాలలకు గాని ఆలయానికి కానీ లేదా కమ్యూనిటీ పర్పస్ వదిలి పెట్టాలని నిబంధన ఉన్నందు న 125 సర్వే నంబర్లో కాలనీ వాసులందరూ కలిసి 20 ఏళు ్లగా ఈ స్థలంలో బతుక మ్మ వేడుకలు వినాయక నవరాత్రి ఉత్సవాలు దుర్గ నవరాత్రి ఉత్సవాలు ఇలా జరుపుకుంటున్నారని ఏడాది కాలం క్రితం నుండి ఈ ల్యాండ్ పైన భూ కబ్జాదారుల కన్ను పడిందని అప్పటినుండి ల్యాండ్ ను కబ్జాకు ప్రయత్ని స్తూనే ఉన్నారు.చివరకు గత నాలుగు రోజుల క్రితం హను మాన్ విగ్రహాన్ని ఇకనుండి దొంగిలించి ఇక్కడ ల్యాండ్ కు ఫెన్సింగ్ వేశారన్నారు.విష యం కాలనీ వాసుల ధ్వారా తెలుసుకొని స్వయంగా తానే దగ్గర ఉండి విగ్రహాన్ని ప్రతిష్ట చేశామన్నారు.మళ్ళీ ఇటువం టి చర్యలు పునరావృతం అవుతే కరీంనగర్ బందు కి పిలుపునిచ్చి హిందువులం దరిని తీసుకవచ్చి గుడి కడతానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు డివిజన్ కార్పొరేటర్ గాదే రూప -శ్రీనివాస్,నాయకులు తోట కిరణ్,లక్ష్మన్,అశోక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 200 కోట్లు రాముల వారి సొమ్ము దోచుకున్నారు : సామ రామ్మోహన్ రెడ్డి




దేశ ప్రజలకు అయోధ్య రాముడు అంటే ఒక నమ్మకమని, అలాంటి నమ్మకాన్ని బీజేపీ వమ్ము చేస్తుందని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్, సామ రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ హుండీలో డబ్బులు, వెండి ఇటుకలు, ఇతర బంగారు ఆభరణాలు దొంగిలించింది బీజేపీ నాయకులే అని, అయోధ్య రామ మందిరం నిర్మించి 3 ఏళ్లు కాకముందే ఇంత చేశారని, సుమారు రూ. 200 కోట్ల రూపాయలు మేర రాముల వారి సొమ్ము దోచుకున్నారని సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. రాముల వారు ధరించే వజ్రాల హారం నుండి పాద రక్షల దాకా అన్ని దోచుకున్నారని, యోగి ఆదిత్య నాథ్ నామమాత్రంగా ముగ్గురు సభ్యులతో సిట్ వేశారని సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. కొంత మంది కింది స్థాయి ఉద్యోగులను అరెస్ట్ చేశారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు బీజేపీ సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ఈ దొంగతనానికి పూర్తి బాధ్యత ప్రధాని తీసుకోవాలని సామ రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. దేవుడి జోలికి వెళ్లినవాడు బ్రతికి కట్టింది లేదని, రాబోయే రోజుల్లో బీజేపీ పరిస్థితి కూడా అదే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముల వారికి బీజేపీ గురించి తెలుసు అందుకే అయోధ్యలో బీజేపీ ఓడిపోయిందని, ఈ దొంగతనం కేసులో సీబీఐ దర్యాప్తు జరగాలని సామ రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ కేవలం దేవుడి పేరు మీద, మతం పేరు మీద రాజకీయం చేస్తుందని, యోగి ఆదిత్య నాథ్ గోమాత గురించి మాట్లాడుతారని, కానీ, బీఫ్ ఎక్స్పోర్ట్ లో దేశంలోనే నెంబర్ వన్ గా యూపీ ఉందన్నారు.

# సర్ ప్రక్రియకు పాస్‌పోర్ట్ చెల్లుబాటు

■ **ఎన్నికల సంఘం కీలక ప్రకటన**







**న్యూఢిల్లీ, జూన్ 27** తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో పాస్‌పోర్ట్ పాత్రపై కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఒక ముఖ్యమైన వివరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్న లేదా ప్రస్తుతం వివరాలను సవరించుకోవాలన్నా అవసరమైన 12 రకాల ధృవీకరణ పత్రాలలో పాస్‌పోర్ట్ కూడా ఒకటిగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ వివరణ సాధారణ ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1967 పాస్‌పోర్ట్ చట్టాన్ని ఉటంకిస్తూ, పాస్‌పోర్ట్ అనేది కేవలం ప్రయాణ పత్రమే కానీ, అది పౌరసత్వానికి నిరూపణ కాదని పేర్కొంది. ఈ ప్రకటన సోషల్ మీడియా, రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ పౌరసత్వం విషయంలో సమస్యలు వస్తాయా? ఓటర్ల జాబితాలో పాస్‌పోర్ట్ ఆధారంగా పేరు నమోదు చేయడం సాధ్యం కాదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమయ్యాయి. దీంతో ఎన్నికల సంఘం క్లారిటీ ఇచ్చింది. ఎన్నికల సంఘం అధికారుల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తి పేరు చేర్చడానికి ఆ వ్యక్తి భారతీయ పౌరుడై ఉండటం, నిర్ణీత వయసు కలిగి ఉండటం ప్రాథమిక సూత్రం. దీనిని నిరూపించడానికి ఓటరు నమోదు అధికారి కొన్ని పత్రాలను పరిశీలిస్తారు. ఈ పత్రాల జాబితాలో పాస్‌పోర్ట్ ఎప్పటి నుంచో ఉంది. అది అలాగే కొనసాగుతుంది. "పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి గుర్తింపును, నివాసాన్ని ధృవీకరించే కీలక పత్రం. ఇందులో ఎలాంటి మార్పు లేదు" అని ఒక ఉన్నతాధికారి స్పష్టం చేశారు. గతంలో బిహార్‌లో జరిగిన SIR, అసోంలో జరిగిన ప్రత్యేక సవరణలు, ఆ తర్వాత జరిగిన వివిధ దశల ఓటర్ల జాబితా సవరణలలో కూడా పాస్‌పోర్ట్‌ను ఒక ప్రామాణిక పత్రంగానే పరిగణించారు. గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి కొత్త విధానాన్ని తీసుకురాలేదని, పాత పద్ధతులే అమల్లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంటే దశాబ్ద కాలంగా పాస్‌పోర్ట్ అనేది ఓటరుగా నమోదు కావడానికి ఒక నమ్మదగిన ఆధారంగా ఉంటూ వస్తోంది. చట్టపరంగా చూస్తే పాస్‌పోర్ట్ అనేది ఒక వ్యక్తి భారత వెలుపలికి వెళ్లడానికి లేదా తిరిగి రావడానికి ఇచ్చే ప్రయాణ పత్రం. అయితే ఓటర్ల జాబితా తయారీ సమయంలో , సదరు వ్యక్తి వివరాలను సరిచూడటానికి అధికారులు కోరే 12 పత్రాలలో ఇది ఒకటి. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దరఖాస్తుదారు సమర్పించిన ఈ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఓటు హక్కుపై నిర్ణయం తీసుకుంటారు. ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసేటప్పుడు పాస్‌పోర్ట్ మాత్రమే కాకుండా, ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి మరో 11 పత్రాలను కూడా ప్రభుత్వం అనుమతిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కానీ, ఎన్నికల సంఘం కానీ పాస్‌పోర్ట్ ప్రాముఖ్యతను తగ్గించే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఓటరు నమోదు ప్రక్రియలో దరఖాస్తుదారు పత్రాలను అంగీకరించే పూర్తి అధికారం సంబంధిత అధికారులకు ఉంటుంది. పాస్‌పోర్ట్ సమర్పించినప్పుడు దాన్ని నిరాకరించడానికి వీలులేదని తాజా వివరణ ద్వారా స్పష్టమవుతుంది.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ



**న్యూఢిల్లీ, జూన్ 27** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!



- ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !
- ఎనిమిది మంది నిందితుల అరెస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 27** సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్‌కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు. ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్‌తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్‌కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.





## హిట్ కోసం ఎదురుచూస్తున్న
# కేతిక శర్మ

టాలీవుడ్‌లో యువ నటి కేతిక శర్మ ఇప్పటికీ తన తొలి భారీ విజయాన్ని కోసం ఎదురుచూస్తున్నారు. రొమాంటిక్ సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టిన ఆమె, మొదటి చిత్రంతోనే గ్లామర్ గర్ల్‌గా గుర్తింపు సంపాదించినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. ఆకాష్ పూరి సరసన నటించిన తొలి సినిమా ప్రేక్షకుల్లో గుర్తింపు తీసుకువచ్చినప్పటికీ వసూళ్ల పరంగా పెద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో నటించిన 'లక్ష్య' కూడా ఆమెకు నిరాశనే మిగిల్చింది. వైష్ణవ్ తేజ్‌తో చేసిన రంగ రంగ వైభవంగా' సినిమా కూడా డిజాస్టర్‌గా నిలవడంతో వరుసగా అవకాశాలు ఆశించినంతగా రాలేదు. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో వచ్చిన 'బ్రో' చిత్రంపై ఆమె భారీ ఆశలు పెట్టుకున్నప్పటికీ, ఆ సినిమా కూడా కేతిక కెరీర్‌కు పెద్ద ఊతం ఇవ్వలేకపోయింది. దీంతో ప్రస్తుతం ఆమెకు పెద్దగా సినిమా అవకాశాలు తగ్గినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే సోషల్ మీడియాలో మాత్రం కేతిక శర్మ చాలా యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లో ఉంటున్నారు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తన క్రేజ్‌ను నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. త్వరలోనే మంచి స్క్రిప్ట్‌తో మళ్లీ వెండితెరపై బలమైన కమ్‌బ్యాక్ ఇవ్వాలనే ఆశతో ఆమె ఎదురుచూస్తున్నారు.

# ప్రస్తుతం రిలేషన్‌షిప్‌లో లేను

**శృతి హాసన్ క్లారిటీ..**

సినీ నటి శృతి హాసన్ వ్యక్తిగత జీవితం గురించి గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె ప్రేమ వ్యవహారంపై వస్తున్న ప్రచారాలకు తాజాగా ఆమె స్వయంగా స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చారు. అభిమానులతో నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ అభిమాని ప్రస్తుతం ఎవరితోనైనా ప్రేమ సంబంధంలో ఉన్నారా అని ప్రశ్నించగా, తాను ప్రస్తుతం ఎవరితోనూ ఎలాంటి ప్రేమ సంబంధంలో లేనని శృతి హాసన్ స్పష్టం చేశారు. దీంతో ఆమె డేటింగ్ గురించి గత కొంతకాలంగా ప్రచారంలో ఉన్న వార్తలకు తెరపడింది. మరో అభిమాని నటిగా కాకపోతే ఏ వృత్తిని ఎంచుకునేవారని ప్రశ్నించగా, చిన్నారుల మానసిక వైద్యురాలిగా మారాలని తనకు ఆసక్తి ఉండేదని శృతి తెలిపారు. ఆమె ఇచ్చిన ఈ సమాధానం కూడా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చర్చనీయాంశమైంది. తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో వరుస విజయాలతో గుర్తింపు తెచ్చుకున్న శృతి హాసన్ ప్రస్తుతం సినిమాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. తక్కువ చిత్రాలు చేస్తున్నప్పటికీ అభిమానులతో మాత్రం సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం మమేకమవుతున్నారు. ఇటీవల రామ్ చరణ్ నటించిన 'పెద్ది' చిత్రంలో ప్రత్యేక గీతంలో కనిపించిన శృతి హాసన్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ఆమె నటించనున్న 'సలార్--2' చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా చిత్రీకరణ ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లకు స్వయంగా సమాధానం ఇవ్వడంతో శృతి హాసన్ వ్యాఖ్యలు విస్తృతంగా వైరల్ అవుతున్నాయి.



# నా వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు

**సునీత మరోసారి స్పష్టీకరణ..**

గాయని సునీత ఇటీవల చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీయగా, వాటిపై మరోసారి ఆమె స్పందిస్తూ తన ఉద్దేశాన్ని వివరించారు. 'నా శరీరం.. నా హక్కు' అనే అంశంపై తాను చేసిన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. మహిళల హక్కులను తాను ఎప్పుడూ గౌరవిస్తానని, మహిళలపై జరిగే అన్యాయాలకు ఎప్పటికీ మద్దతు ఇవ్వనని స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సునీత, మహిళలకు తమకు నచ్చిన దుస్తులు ధరించే పూర్తి హక్కు ఉన్నప్పటికీ, సమాజంలోని వాస్తవ పరిస్థితులను కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో గాయని చిన్మయి శ్రీపాద స్పందిస్తూ, సునీత పట్ల తనకు గౌరవం ఉన్నప్పటికీ, అలాంటి వ్యాఖ్యలు మహిళల హక్కులకు వ్యతిరేకంగా అర్థమయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళల శరీరంపై నిర్ణయం తీసుకునే హక్కు పూర్తిగా వారిదేనని ఆమె పేర్కొన్నారు. ఈ వివాదంపై తాజాగా స్పందించిన సునీత, చిన్మయిపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. 'నా శరీరం.. నా ఇష్టం' అనే భావన అర్థం తనకు పూర్తిగా తెలుసని, ప్రతి వ్యక్తికీ తన శరీరంపై నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుందని చెప్పారు. అయితే తాను చెప్పదలచుకున్నది సమాజంలో ఇప్పటికీ ఉన్న వాస్తవ పరిస్థితుల గురించేనని, మహిళలపై వేధింపులు లేదా అన్యాయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించనని స్పష్టం చేశారు. ఎవరైనా మహిళల పట్ల తప్పుగా ప్రవర్తిస్తే వారికి వ్యతిరేకంగా నిలబడే వారిలో తాను కూడా ఉంటానని పేర్కొన్నారు. ఫెమినిజం గురించి కూడా సునీత తన అభిప్రాయాలను వెల్లడించారు. మహిళలు, పురుషులు పరస్పరం గౌరవించుకోవడం, అవకాశాల్లో సమానత్వం ఉండటమే తన దృష్టిలో ఫెమినిజం అని తెలిపారు. మహిళలను తక్కువగా చూడడం, వారి అభిప్రాయాలను నిర్లక్ష్యం చేయడాన్ని తాను వ్యతిరేకిస్తానని చెప్పారు. సమానత్వం అంటే అందరూ ఒకేలా ఉండడం కాదని, భిన్న లక్షణాలు ఉన్నప్పటికీ పరస్పర గౌరవం, సమాన అవకాశాలు ఉండాలన్నదే తన అభిప్రాయమని వివరించారు. మహిళల హక్కులు, సమానత్వం వంటి అంశాలపై గతంలోనూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సునీత, చిన్మయి వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి.



# 'ది ఇండియా స్టోరీ' టీజర్ విడుదల

**ఆహార కల్తీపై కోర్టు రూమ్ డ్రామా**




బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో-నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంబిజీ ప్రొడక్షన్స్ అండ్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. విడుదలైన టీజర్‌ను బట్టి చూస్తే, దేశంలో పెరుగుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల అధిక వినియోగం, వాటి వెనుక ఉన్న అక్రమాల నేపథ్యంలో కథ సాగనున్నట్లు తెలుస్తోంది. సమాజాన్ని ప్రభావితం చేసే కీలక అంశాన్ని కోర్టు రూమ్ డ్రామా రూపంలో తెరపై ఆవిష్కరించనున్నట్లు టీజర్‌లో చూపించారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ శక్తివంతమైన న్యాయవాది పాత్రలో కనిపించనుండగా, శ్రేయాస్ తల్పడే తన కుటుంబం కోసం పోరాడే తండ్రి పాత్రలో నటిస్తున్నారు. బాంబే హైకోర్టు నేపథ్యంలో నడిచే న్యాయపోరాటం చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనుంది. 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavani1@gmail.com